

# ప్రజాజ్యోతి

## నల్లగొండ-సూర్యాపేట యాదాద్రి భువనగిరి

బుధవారం । 15 । మే । 2024 పేజీలు: 5

## భువనగిరిలో 76.78 శాతం ఫైనల్ పోలింగ్

భువనగిరి పార్లమెంటులో...
కాంగ్రెస్‌ను ఓడించడానికి...
ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మినహా...!
ఆరు అసెంబ్లీలలో బిజెపికి మద్దతు ఇచ్చిన బిఆర్ఎస్...?
బిఆర్ఎస్ కు ఓటింగ్ శాతం తగ్గితే పొంచి ఉన్న ప్రమాదం

2







## ఎన్నికల విధులు నిర్వహించిన అధికారులకు, జిల్లా ప్రజలకు అభినందనలు

### ఎన్నికల నిర్వహణ సంతృప్తికరంగా జరిగింది

### జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు

సూర్యాపేట కలెక్టరేట్,మే 14(ప్రజాజ్యోతి):పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరగడం పట్ల సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు హర్షం వ్యక్తం చేశారు.పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన మార్చి 16 నుండి మే 13వ తేదీ వరకు ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగిసే వరకు ఎన్నికల నిర్వహణలో జిల్లా ప్రజల సహాయ సహకారాలు వారి భాగస్వామ్యం మరవలేనిదని ఎన్నికలు ప్రశాంతంగా సజావుగా నిష్పక్షపాతంగా నిర్వహించడంలో సహకరించిన ప్రతి ఒక్కరిని కలెక్టర్ అభినందించారు.ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడం చాలా సంతోషకరమని పోలింగ్ సమయం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు జరిగినవి,ఎండలు తీవ్రం గా ఉన్నా కూడా ఎండను లెక్కచేయకుండా ఓటు హక్కు వినియోగించుకోవడంలో చైతన్యం చాటారని అందువల్ల గత పార్లమెంటు ఎన్నికల కంటే అధికంగా పోలింగ్ నమోదు జరిగిందని.నల్గొండ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని

..మిగతా 2లో

# నల్గొండ పార్లమెంటు నియోజకవర్గంలో 74.02% పోలింగ్ నమోదు

### పోలింగ్ ప్రశాంతం. సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

### జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన

నల్లగొండ మే 14(ప్రజాజ్యోతి): సోమవారం నల్గొండ పార్లమెంటు స్థానానికి నిర్వహించిన ఎన్నికలలో 74.02% పోలింగ్ నమోదయినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన తెలిపారు. జిల్లాలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని, ఎలాంటి వాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదని ఆమె వెల్లడించారు. ఈనెల 13 న ఉదయం 7 గంటలకు ప్రారంభమైన లోకసభ ఎన్నికల పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు కొనసాగిందని, కొన్ని చోట్ల ఓటింగ్ సమయానికి ముందే వచ్చి క్యూ లైన్లో ఉన్న ఓటర్లకు టోకెన్లు అందజేసి పోలింగ్ నిర్వహించినట్లు ఆమె పేర్కొన్నారు. నల్గొండ పార్లమెంటు పరిధిలోని మొత్తం 7 అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా పోలైన ఓట్ల వివరాలను ఆమె తెలియజేస్తూ 86 - దేవరకొండ అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలో 131838 పురుష ఓటర్లు,130624 మహిళా ఓటర్లు,18 మంది ఇతర ఓటర్లు, మొత్తం 262480 ఓటర్లు ఉండగా, సోమవారం నాటి పార్లమెంటు ఎన్నికలలో 94896 పురుష ఓటర్లు, 90405 మహిళ ఓటర్లు, ఇతరులు 9 మంది మొత్తం 185310 మంది ఓటర్లు ఓటు వేశారని, ఈ అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలో 70.60 శాతం పోలింగ్ నమోదయ్యిందని వెల్లడించారు. 87- నాగార్జునసాగర్ అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలో 115852 పురుష ఓటర్లు, 120611 మహిళా ఓటర్లు,21 ఇతర ఓటర్లు, మొత్తం 236484 ఓటర్లు ఉండగా, 87949 పురుష ఓటర్లు, 88231 మహిళా ఓటర్లు ,10 మంది ఇతర ఓటర్లు,మొత్తం 176190 ఓటర్లు ఓట్లు వేశారని, నాగార్జునసాగర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో పార్లమెంట్ ఎన్నికల్లో 74.50 శాతం ఓట్లు పోలయ్యాయని కలెక్టర్ పేర్కొన్నారు. 88 -మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 11 5773 పురుష ఓటర్లు, 120544 మహిళా ఓటర్లు,26 మంది ఇతర ఓటర్లు, మొత్తం 236343 ఓటర్లు ఉండగా, పార్లమెంటు ఎన్నికలలో 85811 పురుష ఓటర్లు, 87513 మహిళా ఓటర్లు,10 మంది

..మిగతా 2లో



# పార్లమెంట్ ఎన్నికలలో 10 నుంచి 14 స్థానాలు గెలుస్తాం

గాదరి కిషోర్‌వి చిల్లర మాటలు
ఓటేసిన ప్రజలందరికీ కృతజ్ఞతలు
నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి

నల్లగొండ మే 14(ప్రజాజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో 10 నుంచి 14స్థానాల్లో విజయం సాధిస్తామని నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నల్లగొండ, భువనగిరి స్థానాలలో అత్యధిక మెజార్టీతో గెలుపొందామని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో రెండవ స్థానంలో బిజెపి పార్టీ ఉంటుందన్నారు. నల్లగొండ పార్లమెంట్ స్థానానికి జరిగిన ఎన్నికలలో 74.02 శాతం పోలింగ్ నమోదు అయిందని తెలిపారు. ఓటేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా రఘువీర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. పేద ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, సీఎం రేవంత్ రెడ్డి ఈ ఐదేళ్లతో పాటు మరో ఐదేళ్లు ఆయనే సీఎంగా

..మిగతా 2లో



# ఎన్నికల విధులు నిర్వహించిన అధికారులకు, జిల్లా ప్రజలకు అభినందనలు

మొదటి పేజీ తరువాయి...

హుజూర్నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో 1,91,945 పోల్ కాగా 76.34% శాతం,కోదాడలో 1,84,415 పోల్ కాగా 75.21 శాతం,సూర్యాపేటలో 1,78,378 పోల్ కాగా 73.07 శాతం,తుంగతుర్తి లో 1,92,005 పోల్ కాగా 74.06% శాతం నమోదు అయ్యాయని, జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో పురుషులు 3,70,026,మహిళలు 3,76,686,ట్రాన్స్జెండర్స్ 31 ఓట్లు పోలయ్యాయని, జిల్లాలో మొత్తం 1,000,012 ఓటర్లకు గాను 7,46, 743 మొత్తం పోలైనట్లుగా 74.67% నమోదయిందని,తమ పూర్తి సహకారాన్ని అందించినందుకు పాత్రికేయులకు సిబ్బందికి అభినందనలు తెలిపినట్లు కలెక్టర ఒక ప్రకటనలో తెలిపారు.

# భువనగిరిలో 76.78 శాతం ఫైనల్ పోలింగ్

భువనగిరి పార్లమెంటులో...కాంగ్రెస్‌ను ఓడించడానికి...
ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మినహా...!
ఆరు అసెంబ్లీలలో బిజెపికి మద్దతు ఇచ్చిన బిఆర్ఎస్...?
బిఆర్ఎస్ కు ఓటింగ్ శాతం తగ్గితే పొంచి ఉన్న ప్రమాదం

సంస్థాన్ నారాయణపురం, మే 14, (ప్రజాజ్యోతి) : భువనగిరి పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ పార్టీనీ ఓడించడానికి బిఆర్ఎస్ పార్టీ అంతర్గతంగా బిజెపికి మద్దతు ఇచ్చినట్లుగా తెలుస్తుంది. ఇందుకోసం బిఆర్ఎస్ పార్టీ అంతర్గతంగా బిజెపితో ఒప్పందాలు చేసుకున్నట్లు తెలుస్తుంది. రాష్ట్రంలో బిఆర్ఎస్ అధికారంలో లేనందున బిఆర్ఎస్ కు ఓట్లు వేసినా ఉపయోగం లేదని సాకుని ముందు పెట్టుకొని బిజెపితో లాలూచీకి దిగినట్లు తెలుస్తుంది. జాతీయస్థాయిలో ,రాష్ట్రంలో బిజెపిని మచ్చిక చేసుకోవడానికి బిఆర్ఎస్ అధినాయకత్వం ఈ అంతర్గత ఒప్పందాలకు తెర తీసినట్లుగా తెలుస్తుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంతో పోరాటానికి ఎమ్మెల్యేలు ఉంటే చాలని, ఎంపీల అవసరం లేదనే సాకుని ముందు పెట్టుకున్నట్లుగా తెలుస్తుంది. దీనికోసం భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాలలో బిఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ సొంత నియోజకవర్గం ఇబ్రహీంపట్నం మినహా మిగతా ఆరు చోట్ల బిజెపికి మద్దతు ఇచ్చి ఓట్లు బదలాయించినట్లుగా తెలుస్తుంది. వివిధ నియోజకవర్గాలు, ప్రాంతాల నుంచి వస్తున్న వివరాలను బట్టి బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ను గెలిపించడానికి బిఆర్ఎస్ శ్రేణులకు అంతర్గత ఆదేశాలు వెళ్లినట్లుగా తెలుస్తుంది. దీనితో కొంతమేరకు బిఆర్ఎస్ శ్రేణులు బిజెపి అభ్యర్థికి ఓట్లు వేసినట్లుగా ఆ పార్టీ నాయకులు కార్యకర్తలతో మంగళవారం జరిగిన అంతర్గత సమీక్ష సమావేశాలలోనూ బయటకు వస్తున్నాయి. బిఆర్ఎస్ నాయకత్వానికి పార్లమెంటు సభ్యులతో పనిలేదని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంతో పోరాటం చేయడానికి ఎమ్మెల్యేలు ఉంటే చాలనే దిశగా బిఆర్ఎస్ నాయకత్వం నుంచి ఆదేశాలు వచ్చినట్లుగా తెలుస్తుంది.




**ఓటింగ్ శాతం తగ్గితే బిఆర్ఎస్ కు పొంచి ఉన్న ప్రమాదం**

పార్లమెంట్ ఎన్నికల్లో అంతర్గతంగా బిఆర్ఎస్ పార్టీ తమ ఓటు శాతాన్ని బిజెపికి బదలాయించడంతో ఆ పార్టీకి భవిష్యత్తులో ప్రమాదం పొంచి ఉన్నట్లుగా తెలుస్తుంది. టిఆర్ఎస్ కు ఓటింగ్ శాతం తగ్గితే ఆ ప్రభావం భవిష్యత్తులో పార్టీ ఉనికినే ప్రశ్నార్థకం చేసే అవకాశాలు ఉన్నట్లుగా తెలుస్తుంది. భవిష్యత్తులో టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు బిజెపిలో చేరే అవకాశాలు ఏర్పడతాయని ప్రజల భావిస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో అధికారాన్ని కోల్పోయి అనేక సమస్యలతో సతమతమవుతున్న బి.ఆర్.ఎస్ కు కొత్తగా బిజెపి నుంచి ప్రమాదం పొంచి ఉన్నట్లుగా రాజకీయ విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు. కాంగ్రెస్ ను ఓడించడానికి బిజెపిని గెలిపించే లాజిక్ ను ప్రస్తుతానికి వాడుకున్నా అది భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీ ఉనికికే ప్రమాదకరంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో బిజెపి ఓటింగ్ శాతం పెరిగితే అది పరోక్షంగా బిఆర్ఎస్ పార్టీ ఉనికికే ప్రశ్నార్థకం కానున్నట్లుగా తెలుస్తుంది. మరో ఐదేళ్ల లో అసెంబ్లీ ఎన్నికల నాటికి బిఆర్ఎస్ పార్టీ కనుమరుగయ్యే పరిస్థితులే ఏర్పడనున్నట్లుగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. బిజెపి గెలుపు కోసం టిఆర్ఎస్ పనిచేసినా అది ఎంతవరకు లాభిస్తుందో ఎన్నికల ఫలితాలు బయటకి వచ్చాక కానీ తెలియని పరిస్థితి ఏర్పడింది. అప్పటివరకు ఎవరికి వారే గెలుపు ధీమాలను వ్యక్తం చేయనున్నారు.

# నల్గొండ పార్లమెంటు నియోజకవర్గంలో 74.02% పోలింగ్ నమోదు

మొదటి పేజీ తరువాయి...

ఇతర ఓటర్లు, మొత్తం 173334 ఓటర్లు ఓటు వేశారని, మిర్యాలగూడ అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలో 73.34 పోలింగ్ శాతం నమోదైనట్లు వెల్లడించారు. 89- హుజూర్నగర్ అసెంబ్లీ నియోజ కవర్గ పరిధిలో 121956 పురుష ఓటర్లు, 129471 మహిళ ఓటర్లు,17 మంది ఇతర ఓటర్లు, మొత్తం 251444 ఓటర్లు ఉండగా ,పార్లమెంటు ఎన్నికలలో 94065 పురుష ఓటర్లు, 97871 మహిళా ఓటర్లు, 9 మంది ఇతర ఓటర్లు మొత్తం 191945 ఓటర్లు ఓటు వేశారని, ఈ నియోజకవర్గం పరిధిలో 76.34 పోలింగ్ శాతం నమోదయిందని పేర్కొన్నారు. 90- కోదాడ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 11 9172 పురుష ఓటర్లు, 125997 మహిళా ఓటర్లు , 18 మంది ఇతర ఓటర్లు, మొత్తం 245187 ఓటర్లు ఉండగా, పార్లమెంట్ ఎన్నికలలో 90604 పురుష ఓటర్లు, 93801 మహిళ ఓటర్లు, 10 మంది ఇతర ఓటర్లు, మొత్తం 184415 ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారని, ఈ నియోజకవర్గ పరిధిలో 75.21 శాతం ఓట్లు పోలైనట్లు వెల్లడించారు. 91- సూర్యాపేట అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 118949 పురుష ఓటర్లు, 125154 మహిళా ఓటర్లు,13 మంది ఇతర ఓటర్లు, మొత్తం 244116 ఓటర్లు ఉండగా, పార్లమెంటు ఎన్నికలలో 88069 పురుష ఓటర్లు, 90301 మహిళ ఓటర్లు, 8 మంది ఇతర ఓటర్లు కలుపుకొని మొత్తం 178378 మంది ఓటర్లు ఓటు వేశారని, సూర్యాపేట నియోజకవర్గం పరిధిలో 73.07 శాతం ఓట్లు పోలయ్యాయని ఆమె వెల్లడించారు. 92- నల్గొండ అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలో 121303 పురుష ఓటర్లు, 128052 మహిళా ఓటర్లు, 56 ఇతర ఓటర్లు, మొత్తం 249411 మంది ఓటర్లు ఉండగా, పార్లమెంటు ఎన్నికల్లో 92203 పురుష ఓటర్లు , 95328 మహిళ ఓటర్లు, 34 ఇతర ఓటర్లు, మొత్తం 187565 ఓట్లు పోలయ్యాయిని, నల్గొండ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 74.02 ఓటింగ్ శాతం నమోదయినట్లు వెల్లడించారు. నల్గొండ జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన పార్లమెంటు ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడంలో సహకరించిన రాజకీయ పార్టీలు, పోటీలో ఉన్న అభ్యర్థులు, ప్రజలు, ఓటర్లు, అధికారులు మీడియా ప్రతినిధులు అందరికి ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు.

# పార్లమెంట్ ఎన్నికలలో 10 నుంచి 14 స్థానాలు గెలుస్తాం

మొదటి పేజీ తరువాయి...



ఉంటారని అన్నారు. తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ గతంలో తనపై చేసిన ఆరోపణలు ఈ సందర్భంగా చిల్లర మాటలుగా రఘువీర్ రెడ్డి అభివర్ణించారు. ఆయన చేసిన ఆరోపణలపై దమ్ముంటే చర్చకు రావాలని అన్నారు. ప్రజలలో ఆయన ఆరోపణలకు స్పందనలేదని, అతని మాటలను పట్టించుకోవడంలేదని పేర్కొన్నారు. ఎంపీగా తాను గెలుపొందిన వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేస్తారని స్పష్టం చేశారు. తన గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్యుఐ నాయకులు, కార్యకర్తలు ఎంతో కృషి చేశారని అన్నారు. వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలలో తాను అత్యధిక మెజార్టీతో గెలుపొందాన్ని ధీమా వ్యక్తం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, నాయకులు ప్రసాద్, జూలకంటి సైదిరెడ్డి,పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి నాగరాజు, నాయకులు గాదరి రవి, ఎంపీటీసీ పెండెం పాండు,ఏదు దొడ్ల వెంకట్రామిరెడ్డి, దండు ఎల్లయ్య, బైరు ప్రసాద్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోలైన ఈవీఎంలను జిల్లా కేంద్రం సమీపంలోని అనిశెట్టి దుప్పలపల్లి గోదాంలో నిల్వ

ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూములతో పాటు, దుప్పలపల్లి గోదాం మొత్తం పూర్తిగా సిఆర్పిఎఫ్ భద్రత, పోలీస్ భద్రత
జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి చందన, జిల్లా ఎస్పీ చందన దీప్తి





నల్లగొండ మే 14(ప్రజాజ్యోతి): సోమవారం (13 మే) జరిగిన పార్లమెంటు ఎన్నికల పోలింగ్ లో పోలైన ఈవీఎంలను నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని అనిశెట్టి దుప్పలపల్లి గోదాంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ ల లో భద్రపరచడం జరిగింది. నల్గొండ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోకి వచ్చే దేవరకొండ, నాగార్జునసాగర్, మిర్యాలగూడ, హుజూర్నగర్, కోదాడ, సూర్యాపేట, నల్గొండ అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎంలన్నింటిని అనిశెట్టి దుప్పలపల్లి గోదాంలో ఆయా నియోజకవర్గాల వారిగా ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములలో కేంద్ర ఎన్నికల సంఘం జిల్లా సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశీ సమక్షంలో, రాజకీయ పార్టీల ప్రతినిధులు, పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు హాజరుకాగా, జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి చందన, జిల్లా ఎస్పీ చందన దీప్తి ఆధ్వర్యంలో ఈవీఎంలను భద్రపరచడం జరిగింది. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూములతో పాటు, దుప్పలపల్లి గోదాం మొత్తం పూర్తిగా సిఆర్పిఎఫ్ భద్రత, పోలీస్ భద్రతలో ఉంచడం జరిగింది. సోమవారం పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ముగిసిన తర్వాత ఆయా అసెంబ్లీ నియోజక వర్గాల వారిగా ఈవీఎంలు అన్ని దుప్పలపల్లి గోదాం కు చేరుకోగా వాటన్నిటినీ స్ట్రాంగ్ రూములలో ఉంచి ఎన్నికల పరిశీలకుల సమక్షంలో



వాటికి సీల్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ తో పాటు, అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, నల్గొండ, సూర్యాపేట జిల్లాల ఆర్డీవోలు , అడిషనల్ ఎస్పి రాములు, జిల్లా రెవెన్యూ అధికారి డి. రాజ్యలక్ష్మి, పరిశ్రమల శాఖ జిల్లా జనరల్ మేనేజర్ కోటేశ్వరరావు, డి ఆర్ డి ఓ నాగిరెడ్డి, జిల్లా ఉద్యాన శాఖ సహాయ సంచాలకులు సంగీతలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి మురళి, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భూమన్న, డిఎస్పి శివరామి రెడ్డి, జిల్లా అధికారులు, ఎలక్షన్ విభాగం సూపరింటెండెంట్ విజయ్, చంద్ర వదన తహసిల్దారు లు తదితరులతో పాటు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి శంకర్ నాయక్, బిఆర్ఎస్ నుండి పంకజ్ యాదవ్, బిజెపి నుండి నూకల నరసింహారెడ్డి, పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు గోలి సైదులు, చోలేటి ప్రభాకర్, సిరిశాల సీనయ్య, స్వతంత్ర అభ్యర్థుల తరఫున వారి ప్రతినిధులు యాదగిరి, నరసింహ తదితరులు ఉన్నారు.

# దొంగలు బాబోయ్ దొంగలు

**సెల్ ఫోన్లు,పర్సులు**
**బైకులు మాయం**
**పట్టించుకోని అధికారులు**
**సీ సీ కెమెరాలు,పోలీసు ఔట్ పోస్ట్ ఏర్పాటు చేయాలని ప్రయాణికుల డిమాండ్**



భువనగిరి,మే 14 ప్రజాజ్యోతి: నిత్యం ముప్పై నుంచి నలబై వేల మంది ప్రయాణికులతో నిండి ఉండే భువనగిరి బస్ స్టేషన్లో దొంగల బెడద రోజు రోజుకు పెరిగి పోతుంది. నూతనంగా ఏర్పాటైన తెలంగాణ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడం తో మహిళల రద్దీ ఎక్కువ అవడంతో దొంగలు, తమ పనిని సులువుగా చేసుకుంటూ పోతున్నారు. గత మూడు నెలల కాలంలోనే ముప్పై కి పైగా దొంగ తనాలు కేవలం భువనగిరి బస్ స్టేషన్ లోనే జరిగాయని తెలుస్తోంది. చాలా మంది బాధితులు పోలీసులకు పిర్యాదు చేయకుండానే వెళుతున్నారు. ప్రధానంగా పోలీసు స్టేషన్ అందుబాటులో లేకపోవడం, పిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకుంటారనే నమ్మకం లేకపోవడం, బస్ స్టేషన్ లో పోలీస్ ఔట్ పోస్ట్ లేకపోవడం వల్ల బాదితుల పిర్యాదు చేయడానికి వెనుకాడుతున్నారు. అద్దెల రూపంలో ప్రతి నెల పది లక్షల రూపాయిల ఆదాయం ఉన్నా, ఆర్టీసీ అధికారులు కనీసం ఇద్దరు హోం గార్డులను నియమించుకునే స్థితిలో లేరంటే, ప్రయాణికుల పట్ల ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారో అర్థం అవుతుంది. జిల్లా కేంద్రంలోని భువనగిరి బస్ స్టేషన్ లో కేవలం ఒకే ఒక్క సీ సీ కెమెరా ఉండడం, అది కూడా పూర్తిస్థాయిలో పనిచేయకపోవడం గమనార్హం.



**ప్రయాణికులకు సౌకర్యాలు మెరుగు పరచాలి**
**కొడారి వెంకటేష్**
**వినియోగదారులు సంఘం జిల్లా అధ్యక్షుడు**

భువనగిరి బస్ స్టేషన్ లో తగినన్ని సీసీ కెమెరాలు, పోలీస్ ఔట్ పోస్ట్ ఏర్పాటు చేసి దొంగల బారినుండి ప్రయాణికులను రక్షించాలని వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు. భువనగిరి బస్ స్టేషన్ చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ప్రైవేటు వాహనాలు, ముఖ్యంగా ఆటోలు లోనికి రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# తోటి స్నేహితుడు మృతి, స్పందించి సాయం చేసిన 95-96 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులు

రాజాపేట, మే 14 (ప్రజా జ్యోతి) రాజాపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కలసి చదువుకున్న 1995 – 96 ఎస్ఎస్సి బ్యాచ్ విద్యార్థులు తమ ఉదారతను, ఐక్యతను మంగళవారం మరోసారి చాటి చెప్పారు. ఇటీవల కాలంలో రేణిగుంట గ్రామంలో పూర్వ విద్యార్థి తంబునురి లక్ష్మణ్ అనారోగ్యంతో మరణించాడు. వారి కుటుంబానికి 1995 -96 ఎస్ఎస్సి బ్యాచ్ తరపున మిత్రులు అందరూ కలిసి మృతి ని కూతురు పేరు మీద 45 వేల రూపాయల ఫిక్స్ డిపాజిట్ చేసారు. అట్టి డిపాజిట్ పత్రాలను మృతుడు లక్ష్మణ్ కూతురు కు ఎస్ఎస్సి బ్యాచ్ స్నేహితులు అందజేసి మనోధైర్యాన్ని నింపారు. లక్ష్మణ్ కుటుంబానికి వీలైన సహాయ సహకారాలు అందిస్తూ అండగా ఉంటామని వారు చెప్పారు. ఈ బ్యాచ్ విద్యార్థులు ఒక కుటుంబంలా కొనసాగుతూ శుభకార్యాలలో కలుస్తూ, ఆపద ఉన్న కుటుంబాలకు మనోధైర్యాన్ని అందిస్తూ వీలైనంత సహకారం సహాయం చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. వారిని అన్ని పార్టీల నాయకులు,



పెద్దలు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, జర్నలిస్టులు ప్రత్యేకంగా అభినందించారు.

# ఈవిఎం యంత్రాలు సీసీ టీవీ నిఘాలో ఉంటాయి

**జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ జెండగె హనుమంత్**

భువనగిరి,మే 14 (ప్రజాజ్యోతి): సోమవారం నాడు జరిగిన భువనగిరి పార్లమెంటు ఎన్నికల సందర్భంగా పోల్ అయిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను భువనగిరి పట్టణంలోని ఆరోరా ఇంజనీరింగ్ కాలేజిలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములలో భద్రపరచారు.భువనగిరి పార్లమెంటు పరిధిలోకి వచ్చే ఆలేరు భువనగిరి,తుంగతుర్తి నకిరేకల్,ఇబ్రహీంపట్నం జనగాం,మునుగోడు అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించిన ఈవీఎం యంత్రాలను ఆయా నియోజకవర్గాల వారిగా ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములలో కేంద్ర ఎన్నికల కమిషన్ జనరల్ అబ్జర్వర్ రాబర్ట్ సింగ్ క్షేత్రమయుమ్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత్ కే.జండగే, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమక్షంలో భద్రపరచడం జరిగింది.కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్,అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, అధికారులు పాల్గొన్నారు.




# వైభవంగా మరకత మహాలక్ష్మి దేవి ఆలయం వార్షికోత్సవం

**ముగిసిన మరకత మహాలక్ష్మి దేవి అమ్మవారి బ్రహ్మోత్సవాలు**



కోదాడ టౌన్ మే 14 ( ప్రజా జ్యోతి): కోదాడ మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలో కొలువై ఉన్న మరకత మహాలక్ష్మి దేవి అమ్మవారి ఆలయం ద్వితీయ వార్షికోత్సవం ఆలయ కమిటీ సభ్యులు కనుల పండువగ నిర్వహించారు. వేడుకల్లో భాగంగా చివరి రోజు అమ్మవారిని తీరొక్క పూలతో అలంకరించి విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచన, చూర్ణోత్సవం, వసంతోత్సవం,అభిషేకం,చక్రస్నానం, పూర్ణాహుతి వంటి కార్యక్రమాలు ప్రధాన వశిష్టులు పారశరాం.రామకృష్ణమాచార్యులు పరవేక్షణలో భారీగా తరలివచ్చిన భక్తుల నడుమ వైభవంగా నిర్వహించారు. దంపతులు పీటలపై కూర్చొని ప్రత్యేక పూజలు చేశారు.హాఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బాలే బోయిన. వెంకయ్య, యాద.ఉపేందర్ రావు, గుండపునేని. ప్రభాకర్, బుడిగం. నాని, కొండల్ రావు, వీరస్వామి, తేరళ. వీరస్వామి, యాద. మోహన్ రావు, గుండెబోయిన. వీరబాబు తదితరులు పాల్గొన్నారు........





# కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో బేగంపేట వాగులో ధ్వంసమైన మిషన్ భగీరథ పైప్ లైన్

**వృధాగా పోతున్న నీరు**

రాజాపేట, మే 14 (ప్రజా జ్యోతి)రాజాపేట మండలంలోని బేగంపేట వాగులో బ్రిడ్జ్ నిర్మాణం పనులు చేపడుతున్న కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో మంగళవారం మిషన్ భగీరథ పైప్ లైన్ ధ్వంసం అయింది. దీంతో నీరు అడ్డగోలుగా వృధాగా పోయింది. పరిస్థితిని కప్పిపుచ్చేందుకు ధ్వంసం అయిన పైప్ లైన్ వద్ద జెసిబి బకెట్ ను అడ్డుపెట్టారు. ఈ విషయంపై రేణిగుంట బేగంపేట గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని సిపిఐ మండల శాఖ కార్యదర్శి చిగుళ్ల లింగం డిమాండ్ చేశారు.

# విద్యుత్ షాక్‌తో దున్నపోతు మృతి



నాగారం మే 14 ప్రజా జ్యోతి: నాగారం మండల పరిధిలోని ఢీకొత్తపల్లి శివారులో విద్యుత్ షాక్ తో దున్నపోతు మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల ప్రకారం డి కొత్తపల్లి గ్రామానికి చెందిన రైతు లింగాల అంజయ్య కు చెందిన దున్నపోతు శనివారం వచ్చినా అకాల వర్షానికి విద్యుత్ తీగలు తెగిపడి పడిశాల ధనంజయ పొలంలో పడగా నీళ్లు తాగడానికి వెళ్లి విద్యుత్ షాక్ కు గురై మృతి చెందిందని రైతు తెలిపారు. దీని విలువ సుమారు 30 వేలు ఉంటుందని ప్రభుత్వం నష్టపరిహారం అందజేసి ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# బేగంపేటలో సిపిఐ నాయకుడు మృతి

**నివాళులు అర్పించిన సిపిఐ నాయకుడు గోద**

రాజాపేట, మే 14 (ప్రజా జ్యోతి)రాజాపేట మండలంలోని బేగంపేట గ్రామంలో సిపిఐ సీనియర్ నాయకులు దేవి రామచంద్రం ఆనారోగ్యంతో మరణించాడు. మంగళవారం మండల శాఖ కార్యదర్శి చిగుళ్ల లింగం ఆధ్వర్యంలో నివాళులు అర్పించిన సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు మాట్లాడారు. రేండు పర్యాయాలు సి పి ఐ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శిగా పనిచేశారని ఆయన సేవలను కొనియాడుతూ కుటుంబానికి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యదర్శి మూల హరినాథ్, రైతుసంఘం జిల్లా కార్యదర్శి కొల్లూరి రాజయ్య, యాదగిరిగుట్ట మండల కార్యదర్శి ,కల్లపల్లె మహేందర్ , చేడీదీపు రామస్వామి, జేల్ల వెంకటయ్య, బాబుపేట వెంకటయ్య, ఒగ్గు కరుణాకర్, జేల్ల బాలురాజు, మూల రాములు,మూల రామచంద్రం,దేవి సత్తయ్య,గుర్రం రాములు తదితరులు పాల్గోన్నారు. మృతదేహంపై పార్టీ జెండాను కప్పి ఆయన సేవలను కొనియాడారు.



# సిబిఎస్ సీ ఫలితాలలో జీనియస్ పాఠశాల విజయ కేతనం

**మాకు మేమే సాటి మాకు రారు ఎవరు.పోటీ పాఠశాల చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి,**




భువనగిరి,మే 14 (ప్రజాజ్యోతి): దివి 13 5 2024 నాడు సిబిఎస్ ఈ ప్రకటించిన ఫలితాలలోభువనగిరి పట్టణం లో నడుస్తున్న జీనియస్ పాఠశాలకు చెందిన విద్యార్థులు,నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించి మరోసారి విజయకేతనం ఎగురవేశారు.

ఈ సందర్భంగా మంగళవారం అత్యధిక మార్కులు సాధించిన సిహెచ్ 461 (500),జి అక్షిత 446 (500),ఎం స్వరహాసిని 433 (500) విద్యార్థులను పాఠశాల యాజమాన్యం జాగృతి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ బి.సూర్యనారాయణ రెడ్డి,కరెస్పాండంట్ పడాల. శ్రీనివాస్ డైరెక్టర్ తోట.శ్రీధర్, ప్రిన్సిపల్ బి.స్వర్ణలత,వారికి పుష్పగుచ్చాలు,జ్ఞాపికలను బహుకరించి అభినందించారు ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ మాట్లాడుతూ పరీక్షకు 40,మంది హాజరై నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన ఏకైక విద్యాసంస్థ జీనియస్ అని,మా పాఠశాల కు మేమే సాటి మాకు రారు ఎవ్వరు పోటీ అని అన్నారు రానున్న,రోజుల్లోవిద్యా రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దేలా ముందుకెళ్తా మన్నారు.కార్యక్రమంలో ఏఓ,జి.రవి,అకాడమిక్ ఇంచార్జ్ జయేష్,రాజేశ్వరి, అరుణ, శ్రీకాంత్ పీటి మరియు ఉపాధ్యాయ బృందం రాధిక, సౌజన్య,కళ్యాణి పాల్గొన్నారు



## హాలియా విద్యార్థినికి గేట్‌లో 130వ ర్యాంక్

హాలియా,మే14(ప్రజా జ్యోతి) : హాలియా మున్సిపాలిటీ కి చెందిన మిట్టపల్లి భావన ఇటీవల ప్రకటించిన గేట్ ఫలితాలలో ఆల్ ఇండియా 130 వ ర్యాంక్ సాధించి సత్తా చాటి బెంగళూరుకు చెందిన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ లో సీట్ సాధించినది.భావన చిన్న నాటి నుంచే క్రమశిక్షణ పట్టుదల సత్ప్రవర్తనతో ప్రాథమిక,ఉన్నత విద్యను హాలియా పట్టణంలోని హాలియా పబ్లిక్ స్కూల్,ఆకాంక్ష హై స్కూల్ లో పూర్తి చేసి మంచి పేరు తెచ్చుకున్నది.ఇంటర్మీడియట్ హైదరాబాదులోని ఓ ప్రైవేట్ కళాశాలలో విద్యనభ్యసించి ఢిల్లీ ఐఐటీలో సీట్ సాధించి విద్యను పూర్తి చేసినది.ఎంటెక్ కోర్సు ప్రవేశ పరీక్షలో ఆల్ ఇండియా 130 ర్యాంక్ సాధించి మరొక సారి తన ప్రతిభను కనబరిచినది.గేట్ లో మంచి ర్యాంక్ సాధించినందుకు తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.పూర్వ పాఠశాలల ఉపాధ్యాయులు భావన ను అభినందిస్తూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.



## పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు ఘన స్వాగతం

నార్కట్ పల్లి మే 14( ప్రజా జ్యోతి) నల్గొండ జిల్లా నార్కట్పల్లి మండల కేంద్రంలోని స్థానిక న్యూ వివేరా తీన్మార్ మల్లన్న ను ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షులు పాశం శ్రీనివాస్ రెడ్డి ఆయనను శాలువాతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య, మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, అయితరాజు యాదయ్య, సామ కొండల్ రెడ్డి, వడ్డే భూపాల్ రెడ్డి, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, అయితే రాజు వెంకన్న, వెల్లంల గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సైదులు గౌడ్‌ను పరామర్శించిన మంత్రి ఉత్తమ్



హుజూర్ నగర్ మే 14(ప్రజా జ్యోతి): పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు యలక సైదులు గౌడ్ ఇటీవల కుడి కాలుకు గాయమై చికిత్స పొందుతూ హైదరాబాద్ నుండి హుజూర్ నగర్ తన స్వ గృహం కు రావడం తో విషయం తెలుసుకున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సైదులు గౌడ్ నివాసానికి వచ్చి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం కోసం మంచి డాక్టర్ ను సంప్రదించాలనీ త్వరగా కోలుకోవాలని చికిత్స కు అవసరమైన ఏర్పాట్లు చేస్తానని అన్నారు..అంతేకాకుండా సంబంధిత డాక్టర్ తో ఫోన్ లో సంభాషించి వివరాలు తెలుసుకున్నారు.వారి వెంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున రావు, డి వెంకటేశ్వర్లు అమర్నాథ్ రెడ్డి జక్కుల మల్లయ్య ఉన్నారు.

## సీబీఎస్ఈ ఫలితాల్లో ఆర్చిడ్స్ స్కూల్స్ విద్యార్థుల ప్రతిభ

**విద్యార్థిని అభినందించిన పాఠశాల చైర్మన్ గెల్లి రవి**



హుజూర్ నగర్ మే 14 (ప్రజా జ్యోతి): సిబిఎస్ఈ ఫలితాల్లో హుజూర్ నగర్ పట్టణానికి చెందిన ఆర్చిడ్స్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చూపినట్లు పాఠశాల చైర్మన్ గెల్లి రవి అన్నారు. సోమవారం సిబిఎస్ఈ 10వ తరగతి ఫలితాల్లో విజయం సాధించిన విద్యార్థులను ఆయన పాఠశాలలో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబిఎస్ఈ 10 వ తరగతి పరీక్షల్లో తమ పాఠశాలకు సంబంధించిన 11 మంది విద్యార్థులు హాజరు కాగా వారందరూ ఉత్తీర్ణులయ్యారన్నారు. సిబిఎస్ఈ సిలబస్ లో 100కు 100% ఫలితాలు సాధించడం ఆర్చిడ్స్ స్కూల్ ప్రత్యేకత అన్నారు. హుజూర్ నగర్ ,కోదాడ లలో సిబిఎస్ఈ సిలబస్ బోధించే ఏకైక పాఠశాల ఆర్చిడ్స్ అన్నారు. ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఫలితాలకు కృషిచేసిన ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను అభినందిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని అత్యుత్తమ ఫలితాలు సాధిస్తామని విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ.వి.యంల స్ట్రాంగ్ రూమ్స్ వద్ద మూడంచెల భద్రతా వ్యవస్థ

**జిల్లా ఎస్పి చందనా దీప్తి**



నల్లగొండ మే 14 (ప్రజాజ్యోతి): పార్లమెంట్ ఎన్నికలు జిల్లాలో ప్రశాంత వాతావరణంలో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎస్పి చందనా దీప్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే అన్ని నియోజక వర్గాలలో ఈవీఎం లను అనిశెట్టి దుప్పలపల్లి వద్ద ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూమ్స్ దగ్గర పోలీసులు పటిష్ట బందోబస్తుతో భద్రపరిచామని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్స్ దగ్గర 144 సెక్షన్‌తో పాటు మూడంచెల భద్రతా వ్యవస్థను అమలు చేస్తున్నాం అని స్థానిక పోలీసులు, ఆర్మ్ డ్ రిజర్వ్, కేంద్ర బలగాలు స్ట్రాంగ్ రూమ్ ల వద్ద పహారా కాస్తున్నారు. స్ట్రాంగ్ రూం ల వద్ద 24 గంటలూ సాయుధ రక్షణలో ఉంటూ, సీసీటీవీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించబడుతుంది అన్నారు. స్ట్రాంగ్ రూమ్స్ దగ్గర సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ 24ఠ7 విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు.

## దేశంలోనే అత్యధిక మెజార్టీ తథ్యం

**ఎంపీపీ**
**యాతాకుల జ్యోతి మధుబాబు**



నడిగూడెం, మే 14 ,ప్రజా జ్యోతి: నల్లగొండ లోక్సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి కి దేశంలోని అన్ని లోక్సభల కంటే ఎక్కువ మెజార్టీ రావచ్చు అని పార్టీ అధ్యక్షులు భుతుకూరి వెంకట్ రెడ్డి , ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు ఆశాభావం వ్యక్తం చేశారు, నల్లగొండ పార్లమెంట్ ఇంచార్జ్ గౌరవ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి గారి ఆధ్వర్యంలో పార్లమెంట్ సెగ్మెంట్లోని అన్ని నియోజకవర్గాల్లో పార్టీ శ్రేణులు బాగా పనిచేశాయని కోదాడ నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యులు ఉత్తం పద్మావతి గారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శక్తి వంచన లేకుండా పనిచేసి అత్యధిక మెజార్టీ రావడానికి కృషి చేసిన నడిగూడెం మండల పార్టీ శ్రేణుల లందరికీ ధన్యవాదాలు తెలియజేశారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నాంపల్లి,మే,14(ప్రజాజ్యోతి):మండలంలోని నేరళ్లపల్లి గ్రామానికి చెందిన పొగాకు పెద్దులు ఇటీవల సంభవించిన ఉరుము మెరుములతో కూడిన వానలకు ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక మాజీ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ గాఫర్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. కుటుంబానికి రూ. 10వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బచ్చనబోయిన రామయ్య ,మాధ రమేష్ , మాధగొని శ్రీశైలం, పల్లె క్షత్రయ్య, ఉడుత పర్వతాలు, బచ్చనబోయిన కొండలు, ఎడ్ల వెంకన్న, శ్రీరాములు, సత్తయ్య, ఎడ్ల చంద్రయ్య, మేకల రాజు, చాంద్ పాషా, సైదూసెన్, గుండెబోయిన యాదయ్య, రాములు, బైరు యాదయ్య, హస్సెన్, వద్దపల్లి యాదయ్య, ఆక యాదయ్య, ఆక ప్రభూ, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి జగదీష్ రెడ్డి చేసిన అవినీతి,అక్రమాలపై విచారణ చేపిస్తాం

**బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆక్రమించిన భూములను వెలికితీసి పేదలకు పంచుతా.**

**పార్లమెంటు ఎన్నికలలో మెజారిటీ రాకపోతే జగదీష్ రెడ్డి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి.**

**కాంగ్రెస్ పార్టీ పోలింగ్ బూత్ ఏజెంట్ లు,నియోజకవర్గం ముఖ్య నాయకుల సమావేశం లో మాజీ మంత్రి,నియోజకవర్గం ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ప్రకటన.**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 14 (ప్రజాజ్యోతి):సూర్యాపేట నియోజకవర్గం లో మాజి మంత్రి జగదీష్ రెడ్డి చేసిన అవినీతి,అక్రమాలు బయటకు తీస్తామని,బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గత పదేళ్ల పాలనలో చేసిన భూ కబ్జాలను వెలికితీసి,ఆ భూములను పేదలకు పంచుతామని మాజీ మంత్రి,సూర్యాపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు.సూర్యాపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ పోలింగ్ బూత్ ఏజెంట్ లు,ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల బి ఆర్ ఎస్ పాలనలో పేదలను భయపెట్టి,పేదల భూములను బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఆక్రమించారని,వాటిపై విచారణ జరిపి,పేదలకు భూములను పంచుతామని అన్నారు.విద్యుత్ శాఖ మంత్రిగా జిల్లా లకు జగదీష్ రెడ్డి చేసిన అభివృద్ధి ఏమి లేదని,తాను ఎమ్మెల్యే గా పనిచేసిన సమయంలో 400 కెవి,220 కెవి,132 కెవి సబ్ స్టేషను లను తీసుకుని వచ్చానని,33 కెవి సబ్ స్టేషను లను 14మంజూరు చేశానని ఆయన అన్నారు.తరువాత అధికారంలోకి వచ్చిన జగదీష్ రెడ్డి వాటిని ఆయన చేసిన అభివృద్ధి గా చెప్పుకున్నారని అన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా వున్న సమయంలో ఎస్ ఆర్ ఎస్ పి రెండవ దశ పూర్తి చేసి సూర్యాపేట కు గోదావరి జలాలు తీసుకుని వస్తే ఆ తరువాత ఆనీళ్లకు జగదీష్ రెడ్డి పసుపు, కుంకుమ చల్లి పూజలు చేశారని అన్నారు.ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా వున్న జానారెడ్డిని ఒప్పించి పాలేరు జలాలు సూర్యాపేట కు తీసుకుని రావడానికి కాలువలు తవ్వితే వాటిని బిఆర్ ఎస్ ప్రభుత్వంలో మిషన్ భగీరథ పథకంగా ప్రచారం చేసుకున్నారని అన్నారు. తన పాలనలో సూర్యాపేట లో విశాలమైన ప్రదేశంలో నూతన వ్యవసాయ మార్కెట్ నిర్మాణం చేశానని అన్నారు.ఐదు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ



ఎన్నికలలో తనకు టిక్కెట్ ఆలస్యంగా రావడం వలన సమయం లేకపోవడం వలన ప్రణాళిక ప్రకారం ప్రచారం చేయలేక పోయానని అన్నారు.పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేశారని అన్నారు. పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి కి అత్యధిక మెజారిటీ తీసుకుని వస్తామని అన్నారు.సూర్యాపేట పట్టణంతో పాటు ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు కష్టపడి పనిచేశారని,బిఆర్ ఎస్ పార్టీ కి ఏజెంట్ లు లేరని బిఆర్ ఎస్ నాయకులు ఎక్కడా కూడా కనిపించలేదని ఆయన అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి విజయం కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు ధన్యవాదములు తెలిపారు.ఎన్నికల కోడ్ ముగిసిన తరువాత గ్రామాలలో ఇందిరమ్మ కమిటీలు వేసి,వారి ద్వారా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం లబ్ధిదారులను ఎంపిక చేస్తామని అన్నారు.ఉమ్మడి నల్గొండ జిల్లా కు చెందిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట రెడ్డి లను సూర్యాపేట నియోజకవర్గానికి తీసుకుని వచ్చి అభివృద్ధి పనుల కోసం నిధులు మంజూరు చేస్తామని అన్నారు.గత పదేళ్ల కాలంలో ఏ గ్రామంలో కూడ రోడ్లు వేయలేదని, గ్రామాలకు వచ్చే బిఆర్ ఎస్ పార్టీ నాయకులను నిలదీసి ప్రశ్నించాలని అన్నారు.పార్లమెంటు ఎన్నికలలో నియోజకవర్గం నుండి మొత్తం 2,44,116 మంది ఓటర్లకు గాను 1,78,378 మంది ఓటింగ్ లో పాల్గొన్నారని,మొత్తం ఓట్లలో 73% మంది ఓట్లు వేశారని,గతంలో కంటె ఎక్కువగా పోలింగ్ జరిగిందని ఆయన అన్నారు.ఈ సమావేశంలో ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి మాట్లాడుతూ సూర్యాపేట నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకుని,వాటిని పరిష్కారం చేయడానికి కృషి చేస్తానని అన్నారు.పెన్ పహాడ్ మండల ప్రజలు రెండు లిఫ్టులు కావాలని అడిగారని,ఇరిగేషన్ అధికారులను తీసుకుని వెళ్లి సమీక్ష చేస్తామని,ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో మాట్లాడి నిధులు మంజూరు చేస్తామని అన్నారు.పార్లమెంటు ఎన్నికలో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు క్రమశిక్షణతో పనిచేయడం వలన పార్టీకి ప్రతి చోటా మెజారిటీ వస్తున్నట్లు తెలుస్తుందని అన్నారు.తాను ప్రతి కార్యకర్తకు అందుబాటులో వుండి పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తానని అన్నారు.రాబోయే పంచాయతి ఎన్నికలు,ఎంపిటిసి,జెడ్పిటిసి,సహకార సంఘాల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రతి గ్రామంలో విజయం సాధించాలని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికలలో బిఫామ్ ఇచ్చిన నాయకులను ఇంఛార్జ్ లుగా ప్రకటించారని,కాబట్టి సూర్యాపేట లో రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఇంఛార్జ్ గా పనిచేస్తున్నారని అన్నారు.ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి మాట్లాడుతూ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ప్రజల కోసం పనిచేసే నిజమైన నాయకుడని అన్నారు.తుంగతుర్తి లో గ్రామగ్రామన కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేశారని,ఆనాడు కమ్యూనిస్టు పార్టీ ఆధిపత్యం వుండే కాలంలో,ఫ్యాక్షన్ రాజకీయాలలో పార్టీ కార్యకర్తలకు దామోదర్ రెడ్డి అండగా నిలచారని, పార్టీని కాపాడుకున్నారని అన్నారు.ఆనాటి ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కరరెడ్డి ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వకపోవడం వలన కార్యకర్తల అభీష్టం మేరకు స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి గెలిచారని అన్నారు.తెలుగుదేశం పార్టీలో చేరితే మంత్రి పదవి ఇస్తామని ఎన్టీఆర్ ఆహ్వానించినప్పటికి, రాంరెడ్డి దామోదర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ని విడిచిపెట్టి వెళ్లలేదని అన్నారు.తాను ముందు నిలబడి పార్టీ ని నడిపించే నాయకుడు దామోదర్ రెడ్డి అని అన్నారు.ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, పిసిసి ప్రతినిధి అన్నెపర్తి జ్ఞానసుందర్, మాజి ఎమ్మెల్యే దోసపాటి గోపాల్, నాయకులు గోదాల రంగారెడ్డి, పోతు భాస్కర్, పట్టణ అధ్యక్షులు అంజద్ ఆలి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, చింతమల్ల రమేష్, వీరన్న నాయక్, కోతి గోపాల్ రెడ్డి, కొండపల్లి దిలీప్ రెడ్డి, అబ్దుల్ రహీం, పలువురు కౌన్సిలర్ లు,నాయకులు పాల్గొన్నారు.



# ఉచిత స్వర్ణప్రాసన పంపిణీ



కోదాడ రూరల్ మే 14 ( ప్రజా జ్యోతి ): మంగళవారం పుష్య నక్షత్రాన్ని పురస్కరించుకొని కోదాడ వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో పిల్లలకు ఉచిత స్వర్ణప్రాసన పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు మున్సిపల్ పరిధిలోని తమ్మరలో గల డాక్టర్ సురేష్ జకోటియా హా స్పటల్ ఆవరణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ జకోటియా మాట్లాడుతూ 16 సంవత్సరాల లోపు పిల్లలకు ఈ స్వర్ణప్రాసన మందు పంపిణీ జరుగుతుందన్నారు ఈ మందు పిల్లలకు ఇవ్వడం వల్ల పిల్లలలో రోగ నిరోధక శక్తి మానసిక వికాసము సమగ్ర అభివృద్ధి పెరుగుతుందన్నారు ఈ సందర్భంగా వంద మంది పిల్లలకు స్వర్ణప్రాసనమందును ఉచితంగా అందజేశారు.ప్రతి పుష్య నక్షత్రం రోజున ఈ స్వర్ణప్రాసన మందును పిల్లలకు అందించే విధంగా తల్లిదండ్రులు ప్రయత్నించాలన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్లు వంగవీటి భరత్ చంద్ర లక్ష్మీ ప్రసన్న వాసవి యూత్ క్లబ్ అధ్యక్షుడు ఇమ్మడి అనంత చక్రవర్తి ఓరుగంటి నిఖిల్ బెల్దే భరత్ కందిబండ నిఖిల్ నాగరాజు కట్ట భరత్ కుమార్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# డిఎంహెచ్ఓ జిల్లాలో ఆకస్మిక తనిఖీలు

**అర్హతకు మించి వైద్యం.**

**ల్యాబ్ ఆపరేషన్ థియేటర్స్ సీజ్.**

**15 రోజులు ఓపి సేవలు నిలిపివేత.**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 14 (ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లాలోని సుప్రజ ఆసుపత్రిని డీఎంహెచ్వో కోటాచలం తనిఖీలు నిర్వహించారు.అనంతరం డీఎంహెచ్వో మీడియాతో మాట్లాడుతూ గత మార్చి నెల నుండి ఇప్పటివరకు అర్హత లేకుండా ఇప్పటికే 46 సర్జరీలు చేశారని తెలిపారు.ఇందులో భాగంగా 15 రోజులు ఆసుపత్రి ఓపీ సేవలు నిలిపివేస్తున్నట్లు తెలిపారు.ల్యాబ్ మరియు ఆపరేషన్ థియేటర్ సీజ్ చేశారు.అనంతరం సరైన వివరణ ఇవ్వకపోతే ఆస్పత్రిని సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు.ప్రభుత్వ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని ఈ సందర్భంగా తెలియజేశారు.